

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 05 మే 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ప్రజలు, ఉద్యోగులను కాపాడుకోవడం మా భాధ్యత..
- అధైర్య పడి పెడదారి పట్టుదని సూచన
- సమస్యల పరిష్కారానికి కృషి
- ఉద్యోగ సంఘ నాయకులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్


అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు శనివారం ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులనిద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని తామెల్లపుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు అలాగే ఉద్యోగులను, ప్రజలను కాపాడుకోవాదం తమ బాధ్యత అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటికీ తామ ప్రభుత్వం అదే పద్ధతి కొనసాగిస్తున్నామన్నారు గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలు కారణంగా ఆర్థిక వ్యవస్థ లోహాభూఇష్టంగా మిగతా 2లో..

# కమ్యూనిస్టు యోధుడు ‘గురుప్రసాదరావు’కు ఘన వీడ్కోలు



- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల

3



## ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం సంతాపం

- నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్



**కొత్తగూడెం, మే04(కెరటం న్యూస్)**

ప్రముఖ న్యాయవాది సిపిఐ సీనియర్ నాయకులు ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. గురు ప్రసాద్ రావు భౌతిక కాయానికి పూలమాలవేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతప సభలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా పేదల పక్షాన పని చేశాడని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. గిరి ప్రసాద్ రావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి పేదలకు నష్టమని ఆయన అన్నారు.నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు రామ్ చరణ్ ఉప్పెర్ల ప్రశాంత్ ఉన్నారు.

# ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

తయారైందని దాన్ని సవరించే క్రమంలో సమస్యల పరిష్కారం పట్ల జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని వివరిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కుల గణన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు దేశవ్యాప్తంగా కులగలను చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం చరిత్రలో మిగిలిపోయిందని, దీనిలో మీ పాత్ర మరువలేనిదని, వెళ్లకట్టలేనిదని పేర్కొన్నారు ఇందులో భాగంగా బీసీ కులాలకు నిక్కచ్చి రిజర్వేషన్ అమలు కోసం చేపట్టిన సర్వే సత్ఫలితాలను ఇచ్చిందని ఆ మేరకు రిజర్వేషన్ అమలు ఫలాలు వారికి అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన తామంతా నిబద్ధతతో కృషి చేస్తున్నామని, అలాగే మిగిలిన కులాలకు సంబంధించి కూడా వాస్తవ లెక్కలు రాబట్టేందుకు అవసరమైన సర్వే ద్వారా పూర్తి లెక్కలు



తేలాయన్నారు. ఇందుకోసం నియమించిన ఉద్యోగులు వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని వాటిని పరిశీలించిన మీదట ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా రాజకీయ పదవులు పొందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఉద్యోగులు అధైర్యపడి పక్కదారులు పట్టి ఇబ్బందులకు గురి కావద్దని ప్రతి సమస్య ప్రభుత్వం నిశితంగా పరిశీలించి పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి కమిటీలను వేస్తూ ముందుకు నడుస్తోందని దీనికి ఉద్యోగులంతా సహకరించాలని కోరారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులుగా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆకాంక్షించారు. మీ సహకారాన్ని మీరు చేసిన త్యాగాన్ని మేము ఎన్నటికీ మరువలేమని మేము ఎల్లప్పుడూ కుటుంబ పెద్దలుగా మీ మేలు కోరే విధంగా బాధ్యత అధికంగా మసులుకుంటామని వివరిస్తూ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు, మల్లెల రవీంద్రప్రసాద్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, సగుర్తి ప్రకాష్ రావు, ఎర్ర రమేష్, పర్వతపు శ్రీనివాస్, రవికుమార్, కె రుక్మారావు, ఎస్ లలిత కుమారి, ఎర్రమల శ్రీనివాస్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్ కుమార్, జంగం లక్ష్మణ్ రావు, వేమిశెట్టి కృష్ణారావు, బెజ్జంకి ఉపేంద్ర చారి, చెర్ల శ్రీనివాస్, ఎస్ కె సైదులు, కందులు విజయ్, దామల్ల వెంకటేశ్వర్లు, (సిఎం), బందెల లలిత, కామల్ల రవితేజ, ఎన్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమిస్తాం...

- రాష్ట్ర జేఏసీ కార్యక్రమాలను విజయవంతం చేస్తాం
- ఖమ్మం జిల్లా టీజీఇ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి






**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర జేఏసీ కార్యాచరణ మేరకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సులో ఖమ్మం జిల్లా టీజీఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ సదస్సు మరియు ఉద్యోగ ర్యాలీలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని రాష్ట్ర జేఏసీ కార్యాచరణ మేరకు మే 15 నుండి జరిగే నిరసన కార్యక్రమాలను జూన్ 9న జరిగే రాష్ట్రస్థాయి మహా ధర్నాకు ఖమ్మం జిల్లా ఉద్యోగుల పక్షాన పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తామని, రాష్ట్ర జేఏసీ కార్యాచరణను విజయవంతం చేస్తామని అన్నారు. ఖమ్మం జిల్లా టీజీఇజెఎసి కన్వీనర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారిలో ఉన్న అసంతృప్తి, ఆవేదన ఖమ్మం జిల్లా ఉద్యోగుల సదస్సులో బహిర్గతమైందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, వాసిరెడ్డి శ్రీనివాస్ , డాక్టర్. పి. విజయ్ కుమార్ సూరంపల్లి రాంబాబు, గోపాలకృష్ణ బుర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

- పలు శుభకార్యాలకు హాజరు తో పాటుగా పలు కుటుంబాలకు ఆత్మీయ పలకరింపు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్‌తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు



రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి



చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్,



కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్, తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వనమా వారి నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని గొల్లగూడెం రోడ్, హనుమాన్ నగర్ నందు ఆదివారం ఉదయం వనమా రమాదేవి గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై వనమా కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, బత్తుల శ్రీనివాసరావు, గూడపాటి పుల్లారావు, వక్కంతల వంశీ, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల

**కొత్తగూడెం, మే 04(కెరటం న్యూస్)**

సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎడ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్ధం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతో పాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు



ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదవర్గాల సేవలందించాడని,





అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్ట ను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు.





అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని



వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటంరాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.

## కిలారి వేద విక్షిత్‌కు మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధు ఆశీర్వాదం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మంలోని ఓ కళ్యాణ మండపంలో ఆదివారం నాడు కనకమేడల సత్యనారాయణ, కిలారి రాంబాబు ల మనవడు, కిలారు ఉదయ్, రమ్యకృష్ణల కుమారుడు వేద విక్షిత్ పంచెకట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ పంచెకట్టు వేడుకకు హాజరైన బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ చిన్నారి భవిష్యత్తు శుభమయంగా ఉండాలని ఆశీర్వదించారు. పంచెకట్టు వేడుకల వంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మన సంస్కృతిని అందించేందుకు మార్గదర్శకమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొతారి రాఘవరావు, స్వామి, తాళ్లూరి జీవన్, కూసంపూడి మహేష్, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, గుత్తా సీతయ్య, కేతినేని హరీష్, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, వంశీ, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంచకట్టు వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామం లో ఆదివారం నాడు జరిగిన మండల బీ.ఆర్.యస్ పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు టనిష్ పంచకట్టు వేడుకలో బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని చిన్నారి టనిష్ ను ఆశీర్వదించి శుభాకాంక్షులు తెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, తాళ్లూరి జీవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, మోరంపూడి ప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన ఖమ్మం ఎంపీ రామసహాయం






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంపీ కి వివరించారు. ఎంపీ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు గారి నూతన గృహప్రవేశం నిన్న రాత్రి జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎమ్.డి.సిని పునః ప్రారంభించాలి

- **కేంద్ర సహాయ మంత్రిని కోరిన బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి**



**కొత్తగూడెం, మే04(కెరటం న్యూస్)**

హైదరాబాద్‌లో కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మని బీజేపీ తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలసి పాల్వంచలో ఉన్న ఎన్.ఎమ్.డి.సి (ఎస్.యు.ఎల్) ని తిరిగి పునరుద్ధరించి కార్మికులకు ప్రత్యక్ష పరోక్షంగా ఉపాధి కల్పించాలి అని ఆదివారం వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ దరఖాస్తులు చూసి కేంద్రమంత్రి వెంటనే ఎన్.ఎమ్.డి.సి అధికారులకి ఫోన్ చేసి పునరుద్దరణ కి సాధ్యసాధ్యాలని అడిగి తెలుసుకున్నారు తప్పకుండ పునరుద్దరణ కి కృషి చేస్తాను అని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు ప్రాణవాయువు వంటిది ఎన్ఎండిసి ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రయత్నిస్తుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పునః ప్రారంభించడం వలన 5000 మంది ప్రత్యక్షంగానే ఐదు వేల మంది పరోక్షంగా ను లబ్ధి పొందుతారని అన్నారు.

# ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

- **రావెళ్ల రాఘవయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ**
- **కేవీ రత్నం కు మాజీ ఎంపీ నామ పరామర్శ**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం లో టీచర్స్ కాలనీ నందు ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెళ్ల రాఘవయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పరామర్శించారు ఆదివారం నాడు వారి నివాసానికి వెళ్లిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన రాఘవయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఉపాధ్యాయుడి గా విద్యా రంగం లో సేవలు అందించిన రాఘవయ్య యూటీఎఫ్ స్థాపించి ఉపాధ్యాయుల సమస్యలపై కూడా పోరాడారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటం తో పాటుగా ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా జరిగిన పోరాటం లోనూ ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు. అలానే నగరం లోని నెహ్రూ నగర్ కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం ను పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లిన ఆయన కేవీ రత్నం తో మాట్లాడి ఆరోగ్య, యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ ను పూలమాల, శాలువాతో కేవీ రత్నం కుటుంబ సభ్యులు సత్కరించారు. కార్యక్రమం లో వారి వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో శనివారం నాడు బీ.ఆర్.యస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గారు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లతో కలసి ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా అబ్బుగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల శ్రీనివాసరెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వివాహం వేంసూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన అలు చెన్నారెడ్డి సరితల కుమార్తె లక్ష్మితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం మండలం బి ఆర్ ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి వీరబోయిన ఉద్దండు ఇటీవల మరణించగా మర్రిగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పరామర్శించారు అలానే పలగాని నాగరాజు, కళ్యాణి దంపతుల కుమారుడు ఉదయ్ కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే కాగా వారి నివాసానికి మాజీ ఎంపీ నామ వెళ్ళి ఉదయ్ కిరణ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. చిన్న వయసులో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తాళ్లూరు జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గేల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, కొత్తూరు వెంకటేశ్వరరావు, భూపతి శ్రీను, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, బాబురావు, బడికల్ శ్రవణ్, గోపాల్, వెంకటేష్, వేణు, చల్లా రాంబాబు, యాకూబ్, బాదుషా, శివ, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి జెవెల్స్ ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు సోదరులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కేపీహెచ్బీ కాలనీలో ఆదివారం కృషి జెవెల్స్ కు ప్రారంభోత్సవం చేశారు. వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జంగిలి వెంకట్ ల కుమారుడు రిశ్వంత్ తన సన్నిహితుడు రామకృష్ణతో కలిసి ఈ జెవెల్స్ షాప్ నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై తన అన్నలు కిషన్, దేవేందర్, స్వామిజీతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొని రిబ్బన్ కత్తిరించి దీనిని ప్రారంభించి, రిశ్వంత్,ఆయన తల్లిదండ్రులు వెంకట్-సునీతలకు శుభాకాంక్షలు తెలిపి తమ ఆశీస్సులు అందజేశారు.

# మే 11న జరిగే సంక్రాంతి సంస్మరణ సభను జయప్రదం చేయండి

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**వైరా, కెరటం న్యూస్**

హాజరుకానున్న సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం.సాయిబాబ, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్ రావు సిపిఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, వైరా, కొణిజర్ల ప్రాంతాల కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మే 11వ తేదీన వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరుగుతుందని, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేసిన పేద ప్రజల



పక్షపాతి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు అని కొనియాడారు. అనేక నిర్బంధాలు, దాడులు, రాజకీయ ఘర్షణలను తట్టుకొని నిలబడి పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారని, అనేక గ్రామాల్లో పార్టీని దెబ్బతీయడం కోసం పాలకవర్గాలు, రాజకీయ పక్షాలు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ పేదల పక్షాన నిలబడ్డారని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరిగే నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు సంక్రాంతి మధుసూదన్ రావు సంస్కరణ సభకు సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవలు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం. సాయిబాబ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన ప్రకటించారు. మే 11 ఉదయం 9 గంటలకు జరుగు సంస్కరణ సభకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వహించకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించే సమయం వచ్చింది

- ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి, అణిచివేతకు గురవుతున్న ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్స్ కల్పించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటుగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తమ బీఆర్ఎస్ స్వాగతిస్తున్నదని చెప్పారు. కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా,వాటి జనసంఖ్య దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్స్ కూడా అమలుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓబీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి అమలుపర్చడానికి ఈ కులగణన దోహదపడుతుందని,అందుకు ఇది సరైన సమయమని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ గచ్చిబౌలి యశోదా ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఏర్పాటు చేసిన కాపు ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వేలో బాగా తొండి (తప్పులు)జరిగిందని మున్నూరుకాపు,ఇతర బీసీ కులాల జనాభాను 50లక్షల వరకు తక్కువ చేసి చూపడం జరిగిందని, దీనిని తాము తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ సినిమా రంగంతో పాటుగా రాజకీయంగా కూడా బాగా ఎదగడం సంతోషకరమన్నారు.ప్రాంతాలు వేరైనా కూడా కాపు,తెలగ, తూర్పు కాపు, బలిజ, ఒంటరి,మున్నూరుకాపులంతా ఒక్కటేనని,మనమందరం ఇదేవిధంగా సంఘటితంగా ముందుకు సాగితే ఇరు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా మరింత బలపడొచ్చని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మన సామాజిక వర్గానికి చెందిన వివిధ పేర్లతో పిలువబడుతున్న వారు పలు రాష్ట్రాలలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,పార్లమెంట్ సభ్యులలో సుమారు 200 వరకు ఉండొచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ రావు తదితర కాపు ప్రముఖులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి కోరడంతో ఈ పక్కనే ఉన్న విలువైన 7 ఎకరాలను కేటాయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాపు,మున్నూరుకాపు,తెలగ, తూర్పు కాపు, బలిజ,ఒంటరి కులాల వారికి 6,000 రాయితీ కార్డులను యశోదా ఆస్పత్రి యాజమాన్యం అందిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఛైర్మన్ రవీందర్ రావు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నా..

- ఆర్యవైశ్య జిల్లా కార్యాలయానికి భూమి సేకరణ పూర్తి
- త్వరలోనే కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక
- హైదరాబాదులో నిరుపేద వైశ్య విద్యార్థుల వసతికి కృషి
- కొత్తగూడెంలో త్వరలోనే ఉచిత మెడికల్ క్యాంప్
- ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్
- అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- 30 మంది సభ్యులకు సభ్యత్వంతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేత
- పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన దారా రమేష్

**కొత్తగూడెం, మే04(కెరటం న్యూస్ ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ ఆదివారం అశ్వారావుపేట నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలలో ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా మాట మీద నిలబడి ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని, జిల్లా కార్యాలయ భవనానికి సేకరణ జరిగిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు 30 ఉచితంగా అందజేయడం జరిగింది. వీరికి గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం జరుగుతుందన్నారు. త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తానని చెప్పారు. అంతేకాకుండా ఉచిత మెడికల్ క్యాంపు సైతం కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. హైదరాబాదులోని ఆర్యవైశ్య హాస్టల్ నందు అర్హులైన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేపిస్తానని చెప్పారు. ఈ పర్యటనలో అశ్వారావుపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లిలోని ప్రధాన ఆలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి నగేష్ కుమార్ యెలుగూరి,



కోశాధికారి శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, జిల్లా సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా యువజన సంఘం సెక్రటరీ తల్లాడ సాయి కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు కందే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి అనంతం , పసుమర్తి శ్రీనివాసరావు , అశ్వరావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, జల్లిపల్లి నరసింహారావు , దారా పుల్లారావు , ముత్తా సుమాకర్, శీమకుర్తి సుబ్బారావు, కలకోటి సత్యనారాయణ, ములకలపల్లి మండల అధ్యక్షులు అత్యం రాంబాబు, పట్టణ అధ్యక్షులు పద్దం నరసింహారావు (బుజ్జి), ములకలపల్లి యువజన సంఘం అధ్యక్షుడు అత్యం సాయి, ఓబిలిశెట్టి ప్రభాకర్, రంజిత్, భద్రాద్రి కొత్తగూడం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, దమ్మపేట మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, పట్టణ అధ్యక్షులు దారా ప్రసాద్, అన్నప్పురెడ్డిపల్లి మండల అధ్యక్షులు దోసపాటి శంకర్ రావు, అన్నపురెడ్డిపల్లి ఆర్యవైశ్య పెద్దలు వనమా గాంధీ, వేముల నగేష్, కేశెట్టి ముక్తేశ్వర రావు, గొళ్ళ పుల్లారావు, దారా ప్రదీప్, జంగాల శ్రీను,, వనమా శ్రీను, మహాసభ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ఎగవంతం చేయాలి

- కల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన రైతులు

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

గత వారం పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో వడ్ల పోసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సిపిఎం మద్దతుతో పెద్ద మునగాలలో వరి ధాన్యం రైతులు కల్లాల్లో నిరసన వ్యక్తం చేశారు, సిపిఎం బృందం పెద్దమనగల గ్రామంలో పర్యటించి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు, కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, తేమ పేరుతో రైతుల నుంచి మిల్లర్లు నిలువునా ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం అధికారులు సహకారంతోనే దోపిడి చేస్తున్నారని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు లు విమర్శించారు,లి తగిన స్థాయిలో తేమశాతం ఉన్న, గన్ని బస్తాలు సకాలం ఇవ్వకుండా, కాంటా వేసిన బస్తాలను లారీలలో పంపకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల అకాల వర్షంతో రైతులు ధాన్యం తడిసిపోతుందని భయాందోళనలో ఉన్నారని తెలిపారు,